18వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,27 డిసెంబర్ 2024 8 పేజీలు

## వంగవీటి రంగాకు నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి పార్థసారథి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక నరసింహారావుపేటలోని వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖామంత్రి కొలుసు పార్థసారథి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటాపద్మశ్రీ, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు,సొంగా రోషన్ కుమార్,ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,వలవల బాబ్జి,కో ఆప్షన్ మెంబర్ ఎస్.ఎం.ఆర్. పెదబాబు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, ఎమ్ఆర్‌డిబలరాం, దాసరి ఆంజనేయులు, పలువురు కార్పొరేటర్లు,పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభృతులు పాల్గొన్నారు.





## ప్రజల మనస్సులో సుస్థిర స్థానం పొందిన మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి

– కాంస్య విగ్రహావిష్కరణలో మంత్రులు కొలుసు, నిమ్మల, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్ పర్సన్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే బడేటిబుజ్జి ఏలూరు నియోజక వర్గానికి అహర్నిశలు కృషి చేసి ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.స్థానిక నరసింహారావు పేటలోని జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఫ్లాష్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏలూరు మాజీ శాసనసభ్యులు దివంగత బడేటి బుజ్జి కాంస్య విగ్రహాన్ని గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు 36వ వర్ధంతి సందర్భంగా వంగవీటి రంగ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ బడేటి బుజ్జి నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. ఏ పని చేపట్టినా పట్టువదలకుండా పూర్తిఅయ్యేంతవరకు కృషిచేసే వారన్నారు. బడేటి బుజ్జి మనలో లేకపోయినా మన మనస్సులో ఎప్పటికీ నిలిచి ఉంటారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.రాష్ట్ర ఇరిగేషన్‌శాఖామంత్రి డా.నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ సమాజమే దేవాలయం , ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్.టి.రామారావు ఆశయాలకు అనుగుణంగా ఏలూరు నియోజకవర్గ అభివృద్ధికి బడేటిబుజ్జి కృషి చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వములో అనేక పదవులు చేపట్టి బడుగు, బలహీన వర్గాల

- తరువాయి 2లో..

## సుందరంగా,ఆహ్లాదకరంగా అల్లూరి విగ్రహ ప్రాంగణం..

– కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అధికారి ఉమా నండూరి




**భీమవరం,మేజర్‌న్యూస్ :** కేంద్ర సాంస్కృతిక శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన అల్లూరి స్మృతి వనంను అభివృద్ధి పనులను అజాధిక అమృత్ మహెూత్సవ్ జాయింట్ సెక్రెటరీ ఉమా నండూరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమా నండూరి మాట్లాడుతూ ఆజాదిక అమృత

- తరువాయి 2లో..

## 30న అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు దేశవ్యాప్త నిరసన



– రాష్ట్రాల హక్కులు హరించేందుకు జమిలి ఎన్నికలు
– సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించి, ప్రాంతీయ పార్టీలను, రాష్ట్ర ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దీనిలో భాగంగా జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకువస్తుందని సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆరోపించారు. గురువారం పట్టణంలోని అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రచించబడిన రాజ్యాంగం ద్వారా పదవి అనుభవిస్తూ రాజ్యాంగనిర్మాతను పార్లమెంటు సాక్షిగా అవమానించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 30న దేశవ్యాప్తంగా నిరసన చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

- తరువాయి 2లో..

## పల్లె పండగ ద్వారా 983 సిసి రోడ్లు నిర్మాణం

– సంక్రాంతి కల్లా పనులు పూర్తి చేయాలి
– రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లు ప్రారంభించిన జిల్లా కలెక్టర్,శాసనసభ్యులు




**కామవరపుపేట,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మొదట విడతగా 983 సిసి రోడ్లు నిర్మాణానికి 92.02 కోట్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.గురువారం చింతలపూడి నియోజవర్గంలో రెండు కోట్ల50లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్థానిక శాసనసభ్యులు సొంగా రేషన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కామవరపు కోటలో రూ.70లక్షలతో, ఆసన్నగూడెంలో రూ.60లక్షలు ఎంజిఎన్‌ఆర్ ఇజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను కలెక్టర్, శాసన సభ్యులు ప్రారంభించారు. ఈరెండు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 983 సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.92.02 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు వీటిలో చింతలపూడి నియోజకవర్గానికి 187రోడ్లు పనులకు గాను రూ .19.03 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.పురోగతిలో ఉన్న పనులు డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. గురువారం చింతలపూడి నియోజకవర్గంలో రెండు కోట్ల 50లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రెండో విడతలో డ్రైనేజీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. సంక్రాంతి కల్లా రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించమన్నారు.చింతలపూడి నియోజక వర్గంలో పల్లె పండుగ ద్వారా మంజూరు చేసిన సిసి రోడ్లు పనులను త్వరితగతిని పూర్తి చేయించిన శాసనసభ్యులకు, అలాగే గ్రామ ప్రజా ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. శాసనసభ్యులు సొంగ రోషన్

- తరువాయి 2లో..

# సుందరంగా,ఆహ్లాదకరంగా అల్లూరి విగ్రహ ప్రాంగణం..

**మొదటిపేజి తరువాయి**

మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేశంలో కొన్ని ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలను ఎంపిక చేసి ఆయా ప్రాంతాలకు సంబంధించిన వ్యక్తులు, సంస్థలకు సముచిత స్థానం కల్పించేలా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అనేక ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చిందన్నారు. దీనిలో భాగంగా భీమవరంలో అల్లూరి సీతారామరాజు స్మృతి వనం ఏర్పాటుకు సహకారం అందించడం జరిగిందన్నారు.

జరుగుతున్న ఫౌంటెన్ వర్క్‌లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే స్ఫూర్తి వనంలో పచ్చదనం అభివృద్ధితో పాటు, అందమైన పూల మొక్కలను ఏర్పాటు చేయాలని సూచించారు. శుక్ర, శనివారాల్లో ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లా పాండ్రంగిలో అల్లూరి సీతారామన్ రాజు తల్లితండ్రుల ఇంటి పునరుద్ధరణ, చింతపల్లిలో అల్లూరి సీతారామన్ రాజు జైలులో ఉన్న పోలీస్ స్టేషన్ పునరుద్ధరణ పనులను తనిఖీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారీ విగ్రహాన్ని భీమవరంలో ఏర్పాటు చేసుకోవడం ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. చేపట్టిన, ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి స్మృతి వనం ప్రాంతాన్ని మరింత సుందరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. స్మృతి వనం తనిఖీ అనంతరం జాయింట్ సెక్రటరీ ఉమా నందూరి సభ్యులతో సమావేశమై ఇంకా చేపట్టి పూర్తి చేయవలసిన పనులపై సమీక్షించారు. స్మృతి వనం నిర్వహణకు అవసరమైన కార్పస్ ఫండ్ ను సమీకరించాలని సూచించారు.

ఈసందర్భంలో క్షత్రియ సేవాసమితి సభ్యులు విశ్వనాథరాజు, కంతేటి వెంకట రాజు, సిహెచ్ కృష్ణంరాజు,సుబ్బరాజు,నానిరాజు, డా.రఘురామ రాజు, సిహెచ్ ఝాన్సీ లక్ష్మి,భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, తదితరులు ఉన్నారు.

## ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

**– రంభాల నాగేశ్వరరావు**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో వున్నా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్మశాన వాటిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అని వైసీపీ సీనియర్ నాయకులు రంభాల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో రెవిన్యూ సదస్సు ఎటపాక తహసీల్దార్ కారం సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ సీనియర్ నాయకులు రంభాల నాగేశ్వరరావు పాల్గొని స్మశాన వాటిక కొరకు ఎటపాక తహసీల్దార్ కారం సుబ్బారావు కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు రంభాల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో వున్నా ప్రతి గ్రామ పంచాయతికి ఒక స్మశాన వాటిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అని, ఎవ్వరైనా చనిపోతే దహన సంస్కారాలు చేయుటకు ఆరడుగుల నెల కావాలి కానీ, ఆరడుగుల నెల కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారని, ముఖ్యంగా గిరిజన, దళిత, అడ్డుగు స్థాయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఎటపాక మండలంలో వున్న గుండాల కాలనీ, లక్ష్మి పురం, బసవగు గన్నవరం, గౌరీదేవి పేట తదితర గ్రామాల్లో ఎవరైనా ఒక వ్యక్తి చనిపోతే ఎక్కడికి తీసుకువెళ్ళి దహన కార్యక్రమం చేయాలో తెలియని స్థితి అని, కావున ఈ విషయం గురించి తహసీల్దార్ పై అధికారులకు తెలియజేయాలని, ఎటపాక మండలంలో వున్నా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## వంగవీటి రంగాకు ఘన నివాళులు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భముగా మండల వ్యాప్తంగా గ్రామల్లో ఘనమైన నివాళులు అర్పించారు. రావులపాలెంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు దేశం రైతు విభాగం ప్రధాన కార్యదర్శి, కాపు నేత ఆకుల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లడుతూ తుదిశ్వాస విడిచేవరకు పేదల పక్షాన నిలబడి, ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించినటువంటి మహానాయకుడు, బెజవాడ పులిబిడ్డ వంగవీటి మోహన రంగా అని ఆయన పేర్కొన్నారు. అలాగే గోపాలపురంలో మైగాపుల గురవయ్య నాయుడు, అధికారి నాగు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పేదల కోసం గొప్ప పోరాటం చేసి, వారి గుండెల్లో దేవుడిగా నిలిచిన గొప్ప సేవకుడు అని కొని యాడారు. పొడగట్లపల్లిలో సకినాల గణపతి, గోపిశెట్టి సత్తిబాబు, బండారు శ్రీనివాస్, కుంచనపల్లి దొరబాబు, గోపిశెట్టి దొరబాబు తదితరులు పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.

## పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం

**రాజవొమ్మంగి,మేజర్ న్యాస్ :** మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులుతో ఎంపీడిఓ యాదగిరేశ్వరరావు గురువారం రివ్యూ సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలోహౌసింగ్ ప్రోగ్రాస్ పీఎంఏ వైగ్రామీణ,పీఎంజన్మన్,డైలీ అటెండెన్స్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ తదితరవాటిపై రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పి ఎస్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో మండల విద్యార్థులు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో ఈ నెల 22 నుంచి26 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి 10సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీల్లో ఆత్రేయపురం మండల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. రాష్ట్ర జట్టులో ఎంపికైనవారిలో ఆత్రేయపురం మహత్మా గాంధీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి పమ్మి రంజిత్ కుమార్, మహర్షి విద్యానికేతన్‌లో 6వ తరగతి విద్యార్థి కడలి సత్యకుమార్, మెర్లపాలెం జెడ్పీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి అత్తిలి హర్షవర్ధన, వెంకట రమణ, లొల్ల జెడ్పీ హైస్కూలు 10వ తరగతి విద్యార్థులు కల్లూరి ఆదినారాయణ, కాకులపాటి కమల వెంకటేష్ లు స్థానం పొందినట్లు మండల విద్యాశాఖ అధికారులు పి.వరప్రసాద్, పి.సాహేబ్ తెలిపారు.

## చేయూత సంస్థ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ సంబరాలు ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ నల్లమిల్లి లక్ష్మి రాజ్యం సమక్షంలో చేయూత సంస్థ ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతు చేయూత సంస్థకి అమ్మ పాత్ర పోషిస్తున్న ఆదిత్య విద్యాసంస్థలు డైరక్టర్ లక్ష్మి రాజ్యం అభినవ డొక్కా సీతమ్మగా పేరు తెచ్చుకున్నారని, గత నాలుగు సంవత్సరాలుగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రతిరోజు 300మంది రోగుల సహాయకులకు భోజన పంపిణి చేయడం జరుగుతుందన్నారు.

లక్ష్మిరాజ్యం మాట్లాడుతూ ప్రేమకు, ప్రపంచశాంతికి క్రీస్తు సందేశం సదా ఆచరణీయమని అందరూ బాగుండాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసి అనంతరం చేయూత సంస్థ లో ఆశ్రయం పొందుతున్న చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారితో ఘనంగా క్రిస్మస్ సంబరాలు చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఆలీమ్ మాట్లాడుతూ అమ్మగా పిల్లలను ఆదరిస్తూ వారికి కావలిసినవి సకాలంలో సమకూరుస్తూ చేయూత విద్యార్ధులలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతున్నారని అన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళం

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** చరిత్ర ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి గురు వారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వాస్తవ్యులు కోదండరామ సత్యనా రాయణ రాజు, లక్ష్మి దుర్గ దంపతులు రూ.18 వేలు అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆశీర్వచనం స్వామివారి శేష వస్త్రాలు అందించారు. ఈవో భాగవతల వెంకటరమణ మూర్తి స్వామివారి చిత్రపటం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఉత్తర వైపున కాళీ ప్రదేశంలో పార్కింగ్ సౌకర్యం భక్తులకు మరుగుదొడ్లు తదితర నిర్మాణాలు చేపట్టి తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. మరిన్ని విరాళాలు రాగానే అన్నదాన పథకాన్ని విస్తృత పరుస్తున్నట్లు చెప్పారు.

## విధులకు డుమ్మా కొడుతున్న షిఫ్ట్ ఆపరేటర్లు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** గృహ వ్యవసాయ అవసరాలకు విద్యుత్తు నిరటంకంగా సరఫరా చేసేందుకు నియమించిన షిఫ్ట్ ఆపరేటర్లు ఇష్టానుసారంగా విధులకు డుమ్మా కొడుతున్నారు. వారిని నియంత్రించవలసిన ఉన్నత స్థాయి ట్రాన్స్కో అధికారులు పట్టించుకోకపోవడంతో కొందరు షిఫ్ట్ ఆపరేటర్‌లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల నూతనంగా నిర్మించిన అంకంపాలెం ట్రాన్స్కో సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు సక్రమంగా సరఫరా చేసేందుకు నలుగురు షిఫ్ట్ ఆపరేటర్లను నియమించారు. అయితే ఇందులో ఒక షిఫ్ట్ ఆపరేటర్ విధులకు హాజరు కాకుండా పరిసర గ్రామాల్లో ప్రైవేట్ కరెంట్ పనులు చేసుకుంటున్నాడని గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలో అంకంపాలెం, లొల్ల, పేరవరం సబ్ స్టేషన్ లో 12 మంది షిఫ్ట్ ఆపరేటర్లు పనిచేస్తుండగా కొందరు అధికారులను ప్రసన్నం చేసుకుని ఇలా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## ప్రజల మనస్సులో సుస్థిర స్థానం పొందిన మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి

**మొదటిపేజి తరువాయి**

సంక్షేమానికి కృషిచేసి ఏలూరు ప్రాంత ప్రజలలో మనస్సులో బడేటి బుజ్జి సుస్థిర స్థానం పొందారన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ బడేటి బుజ్జి వివాదాలకు ఆస్కారం లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసారని, ఆయన ఆశయాలను, ఆలోచనా విధానాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. బడేటి బుజ్జి సోదరులు, ఏలూరు శాసనసభ్యులు రాధాక్రిష్ణయ్య (చంటి)మాట్లాడుతూ బడేటి బుజ్జి పేదప్రజల సంక్షేమానికి కృషిచేశారని, ఏలూరు నియోజక వర్గంలో పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి నేరుగా తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు,సొంగా రోషన్ కుమార్,నగర్ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు తదితరులు పాల్గొని స్వర్గీయ బడేటి బుజ్జి 5వ వర్ధంతి సందర్భంగా బడేటి బుజ్జి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ,వలవల బాబ్జి,మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, ఆప్షన్ మేం ఎస్ఎన్ఆర్ పెదబాబు,ఎమ్ఆర్‌డి బలరాం,దాసరి ఆంజనేయులు, పలువురు కార్పొరేటర్లు,బడేటి బుజ్జి కుటుంబ సభ్యులు,ప్రజాప్రతినిధులు,బడేటి బుజ్జి అభిమానులు,ఫ్లాష్ సంస్థ కార్యకర్తలు,ప్రభృతులు పాల్గొన్నారు.

## 30న అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు దేశవ్యాప్త నిరసన

**మొదటిపేజి తరువాయి**

కులవ్యవస్థ వల్ల ఈ దేశంలో అన గారిన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని కల్లారా చూసిన అంబేద్కర్ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని దానిని కూడా కేంద్ర ప్రభుత్వం తప్పుపడుతోందని విమర్శించారు.దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని ప్రభుత్వాలు కూలిపోతే తిరిగి ఎన్నికలు నిర్వహించరా అని ఆయన ప్రశ్నించారు. అమిత్ షాపై దేశవ్యాప్తంగా నిరసన వస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కేరళ మాజీ మంత్రి ఎంఏ బేబీ మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగపై కూడా కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించిందని, కులాలు, మతాలు పేరదాడులకు కేంద్ర ప్రభుత్వమే పురి కోల్పోతుందన్నారు. ముస్లింలు, క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వై శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండగ ద్వారా 983 సిసి రోడ్లు నిర్మాణం

**మొదటిపేజి తరువాయి**

కుమార్ మాట్లాడుతూ సంక్షేమం తో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందనితెలిపారు. గత ప్రభుత్వం లో రాష్ట్ర అభివృద్ధి కుంటు పడిందని తెలిపార.చింతలపూడి నియోజకవర్గ వెనుకబడిన ప్రాంతమై నందున జిల్లా కలెక్టర్ చొరవ చూపి రహదారి నిర్మాణానికి ఎక్కువ పనులు మంజూరు చేయించినందుకు కలెక్టర్ వారికి ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు.ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణానికి రూ.50కోట్లు మంజూరు చేశారని వాటికి టెండర్లు పిలవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి రూ.22 కోట్లు మంజూరు చేశారని అలాగే పార్లమెంటు సభ్యులు నిధుల నుండి ఒక కోటి రూపాయలు శాంక్షన్ ద్వారా రోడ్ల నిర్మాణం చేపట్టిగలిగామని చెప్పారు. అనంతరం శాసనసభ్యులు సొంగరోషన్‌కుమార్ పొలసిగూడెంలోరూ.70లక్షలు, ఎర్రగుంట పల్లిలో రూ.30 లక్షలు, సీతానగరం రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.వి.రమణ, పంచాయతీరాజ్ ఎస్సీ రమణమూర్తి, డ్వామా పిడి సుబ్బారావు,ఆర్డబ్ల్యూఎస్ ఏస్ఈ త్రినాథ బాబు,తాహసిల్దార్ జోసఫ్,ఎంపీడీవోలు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కీలకపాత్ర

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కీలకపాత్ర పోషించిందని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు.సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం వద్ద ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో శతవార్షికోత్సవాల వేడుకలను ప్రభాకర్ ప్రారంభించారు. పతాకాన్ని డేగా ప్రభాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న ప్రజలందరూ స్వేచ్ఛ వాయువులు పీల్చడానికి సిపిఐ అపార త్యాగాలు చేసిందన్నారు. అనేకమంది జైల్లోకి వెళ్లారని,లాఠీ దెబ్బలు తిన్నారని,మూడు దశాబ్దాల పాటు అవిశ్రాంత పోరాటం చేశారని తెలిపారు.స్వాతంత్రానికి, పూర్వం విద్యార్థి,యువజన,కార్మిక,రైతాంగ సంఘాల నిర్మాణం, వారందరినీ ఈ పోరాటాలలో భాగస్వాములను చేయడం ద్వారా ఈ పోరాటాలకు గొప్ప ఉత్తేజాన్ని కలిగించి,స్వాతంత్ర సాధనకు అవిశ్రాంత కృషి చేసిన పార్టీ సిపిఐ అనికొనియాడారు.ఈ100 సంవత్సరాల కాలంలో అనేక పోరాటాలు,త్యాగాలు,రక్త తర్పణ,ప్రజా పోరాటాలతో ఘనమైన చరిత్ర కలిగి ఉన్న పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 99 సంవత్సరాల పోరాటంలో విద్యార్థి,యువజన,రైతాంగ, కార్మిక,వ్యవసాయ కార్మిక,మహిళా, సంఘాల ద్వారా వారి హక్కులు, రాయితీలు సాధించిన ఘనత కమ్యూనిస్టు పార్టీ కలిగి ఉందన్నారు.ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులను



గత 11 సంవత్సరాల కాలంలో కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,కొండేటి బేబి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కే.కృష్ణమాచార్యులు,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని,సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్,ఉప్పులూరి లక్ష్మి, భవాని,తెర్లాపు శ్రీను,పొటేలు పెంటయ్య,బి. కృష్ణ ప్రసాద్,బి శ్రీదేవి,సాయన అభిలాష్ కుమార్,ఉప్పులూరి రవి,ఆలూరి రమేష్,జుజ్జువరపు సురేంద్ర, డి.లక్ష్మణ మూర్తి,బేతా శంకర్, మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# రంగా,బడేటి బుజ్జికి నివాళులర్పించిన కాపు సంక్షేమ సేవా సంఘం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వంగవీటి మోహన రంగా వర్ధంతి,బడేటి బుజ్జి విగ్రహావిష్కరణ సందర్భంగా విగ్రహాలకు కాపుసంక్షేమ సేవాసంఘం వాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాపుసంక్షేమ సేవాసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీరాములు మాట్లాడుతూ పేదల హృదయాలలో చిరస్థాయిగా నిలచిన వంగవీటి మోహన రంగా వర్ధంతి డిసెంబర్ 26 నే బడేటి బుజ్జీ గారు స్వర్గస్తులవటం ,ఇద్దరు మంచి వ్యక్తుల వర్ధంతి ఒకే రోజున రావటం యాదృచ్ఛికమైన సంఘటన అన్నారు.ఈ కార్యక్ర మంలో కాపుసంక్షేమ సేవాసంఘ నాయకులు మోటేపల్లి చంద్రశేఖర్, వాసా రాజు,నడపన దాన భాస్కర్,మంచెం వెంకటేశ్వర రావు,దండిపాటి జగన్మోహన రావు,గంధం వెంకట రామకృష్ణ, రామిశెట్టి రామచంద్ర రావు,ఘంటా వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

# 29న మాంటిస్సోరీ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** లజపతిరాయ్ పేట మాంటిస్సోరీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థుల కోసం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించ నున్నట్లు అకడమిక్ డైరెక్టర్ కె.వి. కృష్ణ వర్మ తెలిపారు. పరీక్ష ఈ నెల 29, ఆదివారం ఉదయం 10 గంటలకు ఆడపిల్లలకి,జనవరి 5 ఆదివారం ఉదయం 10 గంటలకు మగ పిల్లలకి నిర్వహించబడుతుందన్నారు. ఉదయం పరీక్షకు హాజరుకాలేని విద్యార్థుల కోసం అదే రోజున సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు పరీక్ష నిర్వహించే అవకాశం కూడా కల్పించబడిందని తెలియ చేసారు.

ఈ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంటర్మీ డియట్‌లో ఉచిత విద్యతో పాటు రూ.5 లక్షల స్కాలర్షిప్‌లు అందజేయ బడతాయని ఆయన తెలిపారు. పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో 50 మార్కులకు నిర్వహించ బడుతుందని,పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థికి రూ.120 విలువ కలిగిన 10వ తరగతి న్యూ మోడల్ క్వశ్చన్ పేపర్ బుక్లెట్ ఉచితంగా అందజేయబడుతుందని వివరించారు. పాలకొల్లు పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోని విద్యార్థు లందరూ ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్‌పిఎస్ ప్రకాశరావు తెలియచేసారు.

# 2024 సంవత్సరానికి జీ తెలుగు ఘనమైన వీడ్కోలు..

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సరిపోదా శనివారం, ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు !

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ మూవీతో వచ్చేస్తోంది. నేచురల్ స్టార్ నాని, ప్రియాంక మోహన్ నటించిన సరిపోదా శనివారం సినిమాతో 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలికేందుకు సిద్ధమైంది. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ సరిపోదా శనివారం డిసెంబర్ 29 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే. తల్లికి ఇచ్చిన మాటకోసం సూర్య (నాని) తన కోపాన్ని వారంలో ఆరు రోజులు అదుపులో ఉంచుకొని శనివారం మాత్రం తనకు అన్యాయం చేసిన వారిపై పగ తీర్చుకుంటాడు. సోకులపాలెంలో జరిగిన ఒక విషాద ఘటన సిఐ దయా (ఎస్.జె.సూర్య పాత్ర)ని సూర్యకి పరిచయం చేస్తుంది. దయాని ఎదుర్కొనేందుకు సూర్యకి పోలీస్ కానిస్టేబుల్ చారులత (ప్రియాంక




మోహన్) సహాయ పడుతుంది. అసలు దయాపై సూర్య కోపానికి కారణమేంటి? రాజకీయ నాయకుడు కూర్మా నందం (మురళీ శర్మ) ఎలా సమస్యల్లో పడతాడు? అసలు చారులత ఎవరు? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే సస్పెన్స్ యాక్షన్ డ్రామా సరిపోదా శనివారం సినిమా చూడాల్సిందే. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాలో నాని, ప్రియాంక మోహన్ హీరో హీరోయిన్లుగా నటించగా ఎస్.జె.సూర్య, మురళీ శర్మ, సాయికుమార్, శుభలేఖ సుధాకర్, శివాజీ రాజా, అభిరామి, అదితిబాలన్, అజయ్ ఘోష్, విష్ణు ఓయ్, హర్షవర్ధన్, అజయ్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ సరిపోదా శనివారం సినిమాతో జీ తెలుగుతో కలిసి ఈ ఏడాదిని మీరూ ఘనంగా ముగించేయండి!

# రంగా ఒక వ్యక్తి కాదు - మహా శక్తి





**భీమడోలు,మేజర్ న్యూస్ :** వంగవీటి మోహనరంగా ఒక వర్గానికి ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని, మహాశక్తి అని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం భీమడోలు సంతమార్కెట్ వద్దనున్న రంగా విగ్రహం వద్ద రంగా వర్ధంతి కార్యక్రమాన్ని వంగవీటి మోహనరంగా కాపుసంఘ యువత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తొలుత రంగా విగ్రహానికి పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు, పంచాయతీ శానిటేషన్ సిబ్బందికి పండ్లు పంచారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, సత్యనారాయణ, దూసనపూడి పుల్లయ్య నాయుడు, ప్రత్తి మదన్, మద్దాలఅప్పారావు,చింతా శ్రీరామ చంద్రమూర్తి, యర్రంశెట్టి ఏడుకొండలు, భీమడోలు కాపు పెద్దలు, యువత పాల్గొన్నారు.

# ఈ - చార్జింగ్ సైకిల్ షోరూం ప్రారంభం





పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక షావుకారు పేట నందు ఈ – చార్జింగ్ సైకిల్ షోరూంను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.హెచ్. సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి మరో అతిథి మాజీ హెూం మంత్రి చేగొండి హరి రామ జోగయ్య హాజరయ్యారు, ఈ సందర్భంగా డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ కాలుష్య రహిత వాతావరణం కావాలంటే రానున్న రోజుల్లో ఎలక్ట్రికల్ కార్లు బైక్లను ప్రతి ఒక్కరు వాడాలన్నారు,ఇతర దేశాలు ఎక్కువగా వాడుతున్నారని,అదే తరహాలో మన భారతదేశంలోని వాడకం పెరగాలని,మెట్రో నగరాలు కాలుష్యకారుల్లో చిక్కుకుంటున్నాయని, మంచి ఆలోచనతో దుర్గేష్ ఈ సైకిల్ షోరూంను ప్రారంభించడం ఎంతో ఉపయోగమన్నారు,ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ మద్దాల శ్రీనివాస్ మహిళ కమిషన్ మాజీ మెంబర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, వంగ నరసింహారావు కలగా అచ్యుత శాస్త్రి, అడ్డాల వాసు తదితరులు హాజరయ్యి పలువురు ప్రసంగించారు, అనంతరం డాక్టర్ బాబ్జి సైకిల్ పై ఎక్కి షోరూంను ప్రారంభించారు, శిరిగినీడి రాజ్యలక్ష్మి ఒక బ్లాక్‌కు రిబ్బన్ కత్తిరించారు,

# కూటమి ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులుగా మైల వసంతరావు



**నరసాపురం,మేజర్ న్యూస్:** కూటమి ఫిషరీస్ సొసైటీ ప్రెసిడెంట్ ఎన్నికలకు కూటమి అభ్యర్థిగా మైలా వసంత రావుని ప్రభుత్వ విప్,శాసనసభ్యుడు బొమ్మిడి నాయకర్ ప్రకటించారు. గురు వారం జనసేన పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం,అభివృద్ధి కోసం మీరు అందించే విశిష్టమైన సేవలు, ఫిషరీస్ సొసైటీని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపికృష్ణ, వాతాడి కనకరాజు, తిరుమని సీతామాలక్ష్మి, మైల వసంతరావు, రాజా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు రుణాలు మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాల్సిందే





**– కొందరు బ్యాంకర్లు గైర్హాజరు కావడంపై కలెక్టర్ ఆగ్రహం**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కౌలు రైతులకు సాగుకు రుణాలు అందించడంలో ఖచ్చితంగా ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు.స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం జిల్లా బ్యాంకర్ల సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, సాగులో 90 శాతానికి పైగా ఉన్న కౌలు రైతులకు పరపతి సౌకర్యాన్ని విరివిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు.జిల్లా రుణ ప్రణాళికలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యతా రంగాలకు 15 వేల 778 కోట్ల రూపాయలు రుణాల లక్ష్యానికి గాను వ్యవసాయ అనుబంధ రంగాలకు 12 వేల 632 కోట్ల రూపాయలు రుణాలుగా అందించేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాలో 65 వేల మందికి పైగా కౌలు రైతులకు రుణ అర్హతకార్డులు జారీచేశామని,వీరికి 240కోట్ల రూపాయలు రుణాల లక్ష్యానికి గాను,వీరిలో కేవలం 20 వేల మంది కౌలురైతులకు 140కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. రుణ అర్హత కార్డులు అందించిన కౌలు రైతులందరికీ రానున్న రెండు నెలలలోగా తప్పనిసరిగా సాగురుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశానికి కొంతమంది బ్యాంకర్లు గైర్హాజరు కావడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొటాక్ మహీంద్రా బ్యాంకు, ఐడిబిఐ, డిసీబీ ,ఇండస్ ఇండ్ కరూర్ వైశ్య బ్యాంకు, తదితర బ్యాంకుల ప్రతినిధులు సమావేశానికి హాజరు కాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసూ, వారికి షోకాజ్ నోటీసులు జారీచేయాలనీ ఎల్డిఎమ్‌ను ఆదేశించారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజినల్ అధికారి శ్రీనివాస్, ఆర్బీఐ ప్రతినిధి నాగప్రవీణ్, డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి విజయరాజు,వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ జేడీలు హబీబ్ భాష, నాగలింగాచారి, ఉద్యానవన శాఖ డిడి రామ్మోహన్, మైనారిటీస్ సంక్షేమ అధికారి కృపావరం, ఎల్డిఎమ్ నీలాద్రి, వివిధ బ్యాంకులు ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌తో జిల్లా వైద్యాధికారి భేటి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా.మాలిని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పేదప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందేలా చూడాలని, ముఖ్యంగా మాతా, శిశు మరణాల నియంత్రణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ డా.మాలినికి సూచించారు.

# ఏజెన్సీలో భూ సమస్యలు పరిష్కరించాలి

**– 'రెవెన్యూ' తప్పుడు ప్రొటెక్షన్ ఆర్డర్లపై విచారణకు సిపిఎం డిమాండ్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఏజన్సీ భూసమస్యల పరిష్కారంలో పోలీసులు అనుచిత జోక్యం, రెవెన్యూ అధికారుల తప్పుడు ప్రొటక్షన్ ఆర్డర్లు ఆపాలని సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. గురువారం డిఆర్ఓ విశ్వేశ్వర రావుకి సిపిఎం జిల్లా కమిటీ బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రవిమాట్లాడుతూ బుట్టాయిగూడెం మండలంలో ఇనుమూరు గ్రామంలో ఎల్.టి.ఆర్ 1/70 చట్టం భూములు,ఎ.డబ్ల్యు. డి.ప్రభుత్వ భూములు గిరిజనేతరులు అక్రమంగా అనుభవి స్తున్నారని ఏద్దేవా చేశారు. ఇనుమూరు గ్రామంలో గిరిజనేతరులకు తప్పుడు ప్రొటక్షన్ ఆర్డర్లులో గిరిజనులు వేసిన 10ఎకరాల బొబ్బరు పంటను పోలీసులు సహకారంతో దున్నివేయడం జరిగిందనిదీనివలన గిరిజనులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. మర్లగూడెం గ్రామంలో ఆర్.డి.ఓ. ప్రొటక్షన్ ఆర్డర్లతో గిరిజనులు వేసిన వరి సాగును దున్నివేయడంతో గిరిజనులకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.జైనవారిగూడెం గ్రామంలో ఎం.ఆర్.వో.ప్రొటక్షన్ ఆర్డర్లు ఏకపక్షంగా ఇవ్వటమే కాకుండా, గిరిజనులకు అనుకూలంగా ఎస్.డి.సి. కోర్టు ఆర్డర్లు వున్నప్పటికీ గిరిజనేతరులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. చెంచుగూడెం గ్రామంలో గిరిజనులకు అనుకూలంగా పట్టాలు ఉన్నప్పటికీ దడ్డ పూర్ణచంద్రరావు గిరిజనులభూములను సాగుచేయనివ్వకుండా అడ్డగిస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు. ఇక్కడ చట్టాలు అమలు కావా అని ప్రశ్నించారు. జీలుగుమిల్లి మండలం సిరివారిగూడెం గత 30 సంవత్సరాలుగా ఉన్న భూమి బొబ్బరిపంట వేసుకుని కోదూరి కృష్ణవేణి అనే ఆమె ఎల్.టి.ఆర్ భూమిలో గిరిజనులు వేసిన బొబ్బరు పంటను పోలీసులు ప్రోత్సాహంతో దున్ని గిరిజనులకు తీవ్రమైన నష్టం కలిగించారాని మండిపడ్డారు. బర్రింకలపాడు బొబ్బర పంట వేస్తే దున్నపోతే అడ్డుకున్నారని ఈ భూమి ల్యాండ్ సీలింగ్లో 20ఎకరాలు కొట్టేశారని అయినా చిట్టిబొమ్మల సతీష్ నేను కొనుక్కున్నాను అని పంట దున్నే ప్రయత్నం చేశాడు ఇలా స్థానికేతర భూస్వాములు గిరిజనులను ఇబ్బందులు గురిచేస్తూ రోజురోజుకు వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు.

అంకన్నగూడెం పంచాయితీ జగన్నాధపురం శ్రీ రంగరాజు మామిడితోట గత 30 సంవత్సరాలగా సాగు చేస్తుంటే. తప్పుడు కేసులు పెడుతూ పంట సమయంలో పోలీసులు పదేపదే జోక్యం చేసుకుంటున్నారని దీనివలన గిరిజనులకు నష్టం జరుగుతుందన్నారు. పాములవారిగూడెం గిరిజనులు వేసుకున్న బొబ్బర పంటను దున్నేశారు. పంట దున్నేశారని కేసు పెట్టిన పోలీసులు, రెవెన్యూ అధికారులు ఖటువైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. గిరిజనుల పక్షాన పనిచేస్తున్న గిరిజన నాయకులపై "రౌడీ షీట్" ఓపెన్ చేస్తానంటూ బెదిరిస్తున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బెదిరిస్తున్నారని ఒక ప్రజా ప్రతినిధి అయ్యుండి పోలీసులకు ఇలా తప్పుడు డైరెక్షన్ ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. గిరిజన నాయకులపై రౌడీషీటు తీస్తామని, బెదిరించడం న్యాయమేనా అని ప్రశ్నించారు. గిరిజన ఓట్లతో నెగ్గి భూస్వాములు కొమ్మకాయడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్, పి రామకృష్ణ పాల్గొన్నారు.

## నేడు జరిగే విద్యుత్ పోరుబాటను విజయవంతం చేయండి

**– వైసిపి ఎంబిసి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న విజ్ఞప్తి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీలు బాదుడుపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, రాష్ట్ర ంలో విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం చేపట్టిన నిరసన దీక్షలను విజయవంతం చేయాలని వైసిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలపై రూ.15వేల కోట్ల భారం పడుతుం దని, విద్యుత్ ఛార్జీల పెంపుదల ఉండదని ఎన్నికల వాగ్దానాన్ని పక్కనపెట్టి వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.వచ్చే నెల నుంచి విద్యుత్ చార్జీలు యూనిట్‌కు రూ.1.50 పెంచుతారని, సంకీర్ణ ప్రభుత్వం ఆరు నెలల్లో రూ.75 వేల కోట్ల మేర రుణాలు తీసుకుందని, అయితే సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో ఎన్డీయే ప్రభుత్వం విఫలమైందని ఆరోపిం చారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,అభిమానులు, నాయకులు, వైసీపీ శ్రేణులంతా విద్యుత్ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న విజ్ఞప్తి చేశారు.

# నేడు విద్యుత్తు చార్జీలకు నిరసనగా చేపట్టే ధర్నాకు తరలిరండి

**– వైసీపీ మండల అధ్యక్షులు సందా ప్రసాద్ పిలుపు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్** ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల భారంపై శుక్రవారం చేపట్టే ధర్నాకు వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొవాలని జీలుగుమిల్లి మండలం వైసీపీ మండల అధ్యక్షులు సందా ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటనలో పేర్కొంటూ కొయ్యలగూడెం మండలంలోని గవరవరం గ్రామంలో ఉన్నా విద్యుత్ ఏడి ఈ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు విద్యుత్ ఛార్జీల పెంపుపై మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్నాలో పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పాల్గొంటారని తెలియచేసారు. అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీలు పెంచబోను అని చెప్పి, అధికారం చేపట్టిన 6నెలల వ్యవధిలోనే సామాన్య ప్రజలపై విద్యుత్ భారం మోపటంపై మహా ధర్నా నిర్వహించి మూసుకుపోయిన కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిపిద్దాం అని అన్నారు.

## సౌత్ జోన్ చెస్ పోటీలకు సెయింట్ జోసెఫ్ డెంటల్ విద్యార్థి



**పెదవేగి, మేజర్‌న్యూస్:** దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థి ఏ. రత్నాకర్ జనవరి నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం నందు వెల్ టెక్ డాక్టర్ రంగరాజన్, డాక్టర్ సగుంతల ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ నందు జరుగుతున్న సౌత్ జోన్ పురుషుల చెస్ టోర్ననందు పాల్గొంటారని కళాశాల కరస్పాండెంట్, సెక్రెటరీ రెవ.ఫా. జి.మోజెస్ తెలిపారు. ఈ నెల 23వ తేదీన డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆశ్రమం మెడికల్ కళాశాల వారి నిర్వహించిన డాక్టర్ ఈ. త్రిమూర్తి సారథ్యంలో మా విద్యార్థి సౌత్ జోన్ టోర్నమెంట్ పాల్గొంటున్నారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్.నల్లయ్య తెలిపారు క్రీడాకారుని కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ్ అభినందించారు ఫిజికల్ డైరెక్టర్ని, విద్యార్థిని, యాజమాన్యం, సిబ్బంది అభినందించారు.

# క్రీడలపై ఆసక్తి పెంచడానికే మెగా టోర్నమెంట్







**– శాసనసభ్యులు బాలరాజు వెల్లడి**

**– స్టేడియం ఏర్పాటు చెయాలి : కరాటం రాంబాబు సూచన**

**జీలుగుమిల్లి మేజర్ న్యూస్ :** యువకులలో క్రీడా స్ఫూర్తిని నింపి క్రీడలపై ఆసక్తి కలిగేలా చేసేందుకే మెగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. గురువారం బర్రింకలపాడు గిరిజన గురుకుల పాఠశాలలో క్రీడా సంబరాలను డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, జనసేన అధికార ప్రతినిధి గడ్డ మణుగు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుక పేరుతో మెగా క్రీడా సంబరాలు ప్రారంభించామని ఈ క్రీడలకు భారీగా ప్రైజ్ మనీ ని ఏర్పాటు చేశామని దానికి కారణం యువతీ యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకేనని అన్నారు.తాను చేపట్టిన ఈ కార్యక్రమానికి 7 మండలాల కూటమి మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కరాటం రాంబాబు గడ్డమణుగు రవికుమార్, కరాటం సాయి ప్రోత్సాహం ఉన్నట్లు వెల్లడించారు. డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు మాట్లాడుతూ తాను క్రీడల పట్ల ఎంతో ఉత్సాహంతో ఉండేవాడినని జిల్లా స్థాయిలో విన్నర్, రన్నర్ గాను నిలిచిన వ్యక్తిని అన్నారు. క్రీడలలో రాణించిన ప్రతి విద్యార్థి విద్యలోనూ రాణిస్తారని అన్నారు. అలాగే నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా అధికార ప్రతినిధి గడ్డ మణుగు రవికుమార్ మాట్లాడుతూ మెగా టోర్నమెంట్ ద్వారా నియోజకవర్గంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేసే కృషి పట్టుదల అద్భుతమైనదని కొనియాడారు. బాలరాజు ప్రతి పుట్టినరోజు మెగా టోర్నమెంట్ నిర్వహించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, గుడిపూటి చిరంజీవి, తమ్మిన సాంబ, ఏడు మండలాల కూటమి అధ్యక్షులు,కూటమి నాయకులు, కార్యకర్తలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిఎల్వోలుగా పనిచేస్తున్న వారికి గౌరవ వేతనం విడుదల

**– రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం హర్షం**

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న బి ఎల్ ఓ లకు రావలసిన గౌరవ వేతనం గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు గత మూడు సంవత్సరాల నుండి గౌరవ వేతనం ఇచ్చి ఉండలేదు. ఈ విషయంపై అనేకసార్లు మా రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి దృష్టికి గౌరవ ఆర్థిక మంత్రి వారి దృష్టికి తీసుకువెళ్లగా కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ రోజు బిఎల్వోలుగా పనిచేస్తున్న వారికి గౌరవ వేతనం విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కృతజ్ఞతలు తెలిపారు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు కూడా దశల వారీగా పరిష్కరిస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఎం అప్పలనాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి : కమిషనర్ అంజయ్య



**నరసాపురం,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య గురువారం పలు వార్డులలో పర్యటిస్తూ ప్లాస్టిక్ నిర్మూలన పై పట్టణ ప్రజలకు పలు సూచనలు చేశారు. పర్యావరణానికి అవరోధం కలిగిస్తున్న వాటిలో ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరమని, ఒక ప్లాస్టిక్ వస్తువు మట్టిలో పూర్తిగా కలవాలంటే కొన్ని వేల సంవత్సరాలు పడుతుందని అన్నారు. నానాటికి పెరిగి పోతున్న ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు 1999లో కేంద్రంలోని పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్తర్వులు కూడ జారి చేసిందని, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 100 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుందని, క్యారి బ్యాగులతో సహ ఎన్నో గృహోపసరాలకు వాడి పడేస్తున్న ప్లాస్టిక్ భూమిలో కరిగిపోవడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్,పాత్రుడు సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# సదస్సులు సద్వినియోగం చేసుకోండి

**: ఆర్డీవో దాసి రాజు**




**యలమంచిలి, మేజర్‌న్యూస్ :** రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకోవాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు. గురువారం మండ లంలోని కొంతేరు గ్రామంలో జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాసిల్దార్ గ్రంధి పవన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ ఈసదస్సుల ద్వారా ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భూమి సమస్యలు పరిష్కరించబడుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితో పాటు గంటా శ్రీనివాసరావు ,బత్తులరాజు, ఉన్నమట్ల ప్రేమ్‌కుమార్,తానంకి వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర అధ్యాపకులు కోటేశ్వరరావుకు డాక్టరేట్



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలల సైన్స్ అండ్ హ్యూమానిటీ అధ్యాపకులు కేసరి కోటేశ్వర రావుకు డాక్టరేట్ లభించింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయంలో డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ మండవ వెంకటేశ్వరరావు ఈ డాక్టరేట్‌ను అందించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కె.వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపల్ ఎస్ సురేష్ కుమార్, గోపీచంద్, స్వామినాథన్ తదితరులు పాల్గొని కోటేశ్వరరావును అభినందించారు.

# బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** మోహన రంగా 36వ వర్ధంతి వంగవీటి మోహన రంగా విగ్రహ నిర్మాణ, అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చింతలపూడి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రంగా జీవిత మొత్తం బడుగు బలహీన వర్గాలకు ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడితే కులమతాలకు అతీతంగా సేవ చేసినటువంటి నిస్వార్థమైన టువంటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారని కొనియాడారు. పాత బస్టాండ్‌లో ఉన్నటువంటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పేదలకు కాపు నాయకులు పలు కుల సంఘాల నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా విగ్రహ నిర్మాణ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు కొత్తపూడి. శేషగిరిరావు అధ్యక్షులు తోట.శివ నాగరాజు (నాని) సెక్రటరీ ముత్యాల.శ్రీనివాస్ (చిన్ని), బొడ్డు.వెంకటేశ్వరావు చింతలపూడి పట్టణ కాపు సంఘం అధ్యక్షులు తూము. విజయకుమార్, గంధం.చంటి,గంటా. నాగభూషణం, తాటిపర్తి. శ్రీను, తోట నారాయణరావు, మారుమూడి థామస్,పట్టణ కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 10వ తరగతి ఎంతో కీలకం






**– చదువుపై ఏకాగ్రతతో**

**మంచి ఫలితాన్ని పొందవచ్చు : జిల్లా కలెక్టర్**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులతో గురువారం గూగుల్ మీట్ లో పాల్గొని పరీక్షల ఉత్తీర్ణతపై దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులకు 10వ తరగతి ఉత్తీర్ణత అనేది ఎంతో కీలకమైనదని, తదుపరి తరగతులలో ప్రవేశించి ఉన్నత భవిష్యత్తును పొందాలంటే ఎంతో ముఖ్యమన్నారు. మరి ముఖ్యంగా ఆడపిల్లలు పదో తరగతి ఉత్తీర్ణత కాకపోతే అంతటితోనే చదువుకు స్వస్తి చెప్పాల్సి వస్తుందన్నారు. అటువంటి వారి చదువు కొనసాగించుటకు కుటుంబ సభ్యులు ఆదరణ కూడా తగ్గుతుందని ఈ విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఏకాగ్రతతో చదివితే ఏది కష్టంకాదని, చదువుపై మనసును లగ్నం చేసుకునేలా మనసుకు శిక్షణ అవసరమని అది మీ అంతర్లీనంగానే ఉంటుందని తెలిపారు. సమయం వృధా చేయకుండా పరీక్షల వరకు పట్టుదలతో చదివి ఉత్తీర్ణులు కావాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.ఎస్ఏ2 ఫలితాలు ఆధారంగా విద్యార్థులకు ఏ సబ్జెక్టులలో మార్కులు తగ్గాయో వారికి ఆ సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులను నిర్వహించి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచాలని ఉపాధ్యాయుల కు సూచించారు. విద్యార్థులతో గూగుల్ మీట్ ద్వారా మాట్లాడి వారి ప్రిపరేషన్ పై ఆరా తీశారు. గూగుల్ మీట్‌లో డీఈవో ఇ.నారాయణ, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

కుక్కునూర్,మేజర్‌న్యూస్ : సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కుక్కునూరు మండలంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. గ్రామ గ్రామాన తోరణాలు అలంకరించి అరుణపతాకాలను ఎగురవేశారు.కుక్కునూరు మండలంలో సుమారు 16 గ్రామాల్లో ఎర్రజెండాలు ఎగురవేశారు. కుక్కునూరులో పార్టీ కార్యాలయం వద్ద మాజీ జడ్పీటీసీ వరకా శ్యామల జెండా ఆవిష్కరణ చేశారు.పార్టీ నూరేళ్ల వసంతోత్సవాలు పురస్కరించుకొని జిల్లా సమితి సభ్యులు మైసాక్షి వెంకటాచారి,కొన్నె లక్ష్మయ్య, అయితా సురేష్ బాబు కేక్ కట్ చేశారు.అనంతరం కుక్కునూరు పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పోలవరం నియోజకవర్గం కార్యదర్శి కారం దారయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 1925 ఉత్తరప్రదేశ్ లోని ఖాన్పూర్లో ఎంఎన్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిందని, నాడు దేశ స్వాతంత్రం కోసం మొదలుకొని నేడు తెలంగాణ సాయుధ పోరాటం వరకు అడుగడుగున పేద ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం సమానత్వం కోసం నిత్యం పోరాటం కొనసాగిస్తూనే ఉందని అన్నారు. మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ ,వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె మాట్లాడుతూ పార్టీ పుట్టి వంద సంవత్సరాల అయిన సందర్భంగా మండలం లోని పార్టీ శాఖల్లో అందరూ ఇంట్లో పండగ లాగా సంతోషంగా జరుపుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వరకా శ్యామల,అయితా సురేష్ బాబు,కూరాకుల బాబురావు,మడిపల్లి రమణయ్య,పల్లెల బిక్షం వరకా నరసింహారావు,వరసా పాపారావు, నకిరికంటి నాగరాజు గాడిద వెంకటరమణ,ఎకో సోమరాజు, సోడే. రమేష్ ,మడకం.ఉంగా, సోడే.నాగేష్, మడకం.నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులకు ప్రజల నుండి స్పందన : ఆర్డీవో రాజు




నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని పెదమైన వాని లంకలో గ్రామ రెవెన్యూ సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ కనకదుర్గ అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి విశేష స్పందన లభిస్తుందని, అపరిష్కృతంగా ఉన్న అనేక భూమి సమస్యలను రైతులు సదస్సుల దృష్టికి తీసుకువస్తున్నారన్నారు. అన్నింటిని పూర్తిస్థాయిలో విచారించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగమంతా సదస్సులలో పాల్గొంటుందని ఆర్డీవో అన్నారు. తాసిల్దార్ రాజరాజేశ్వరి, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, మైల జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు పుట్టుక లోకానికి ఎంతో వెలుగు



బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ : మానవాళి కొరకు ఏసుక్రీస్తు లోకంలో జన్మించారని ఆయన పుట్టుకతో లోకానికి వెలుగు వచ్చిందని సెయింట్ మార్క్ లూథరన్ చర్చ్ ప్యారిస్ పాస్టర్ రెవరెండ్ ఆమెన్ అన్నారు. స్థానిక సెయింట్ మార్క్ లూథరన్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 40 కేజీల భారీ కేక్‌ని పాస్టర్ ఆమెన్ పిసిసి ఎల్సిసి సభ్యులు కలిపి కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆల్టర్నేటివ్ డెలిగేట్ కాశి విమల కుమారి అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా పాస్టర్ ఆమెన్ మాట్లాడుతూ పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు లోకంలో మానవళిగా జన్మించారని ఆయన తెలియజేశారు. ఆయన పుట్టుకతో ప్రపంచానికి వెలుగు సంతోషాలు వచ్చిందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. అనంతరం ప్రముఖ న్యాయవాది దుండి బాలు మాట్లాడుతూ ఏసుక్రీస్తు భోదనలను ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలియజేశారు. దయ ప్రేమ కరుణ కలిగి ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన అన్నారు. అనంతరం చిన్నారులు యువకులు అలరించిన డాన్సులు అందర్నీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బుడుపుల మాలిని, పిసిసి సభ్యులు కట్ట రత్నకుమారి, పీసీసీ సభ్యులు తలారి రాజు, గుర్రం యోహాను, కోడూరి రఘు, మద్ద ఆనంద్, గేదెల ప్రసాద్,పాలి ప్రసాద్,గంధం బున్ని, తానింకి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారును పరామర్శించిన జనసేన నేత పోలిశెట్టి



నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తండ్రి బండారు ప్రతాప్ నాయుడు ఇటీవలమరణించారు. గురువారం మండలంలోని సరిపల్లి గ్రామంలోని బండారు నివాసంలో జనసేన నాయకులు, వ్యాపారవేత్త పోలిశెట్టి శ్రీనివాస్ పరామర్శించారు. మాధవ నాయుడు సోదరుడు బండారు రాజా పటేల్ నాయుడును శ్రీనివాస్ పరామర్శించి ప్రతాప్ నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన వెంట పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నేడు కవ్వగుంట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

పెదవేగి,మేజర్ న్యూస్ : పెదవేగి మండలం, పెదవేగి సెక్షన్ పరిధిలో గల కవ్వగుంట సబ్ స్టేషన్ మరమత్తులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును, అందువల్ల కవ్వగుంట సబ్ స్టేషన్ పరిధిలో గల కవ్వగుంట ,గార్లమడుగు, జగన్నాధపురం ,ములక్కాయపాడు,వంగూరు లక్ష్మీపురం అన్ని పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరానిలిపివేయబడును. కనుక వినియోగదారులు గమనించి సహకరించ వలసినదిగా కోరుచున్నాము.

## నేడు అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు మండలం , నార్త్ – ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33/11కెవి అశోక్ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కెవి ఆర్‌టీసీ ఫీడర్‌కు చెట్ల కొమ్మలు తొలగించుట, లైన్లకు మరమ్మతు చేయుటకు శుక్ర వారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మరమతులు జరుగుతాయి. కనుక అశోక్ నగర్ స్టేషన్ పరిధిలో గల అశోక్ నగర్, అమీనా పేట, కలెక్టర్ ఆఫీసు ఏటిగట్టు ,కొత్త బస్ స్టాండ్ , ఆర్‌వి రావు వీధి, గ్రాండ్ ఆర్య రోడ్ , జగన్ మోహన్ రావు వీధి ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఏలూరు కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## పంట కాలువలో గుర్రపు డెక్క తొలగింపు



కైకలూరు,మేజర్ న్యూస్ : శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు కైకలూరు మండలం గోపవరం నుంచి నరసాయిపాలెం గ్రామం వరకు వున్న పంట కాలువపై జరుగుతున్న పూడిక తీత మరియు గుర్రపుడెక్క తొలగిస్తున్న పనులను ఇటీవల నూతనంగా ఎన్నికైన కైకలూరు డి సి చైర్మన్ పొత్తూరి సురేష్ రాజు (వాసురాజు) పరిశీలించారు. ఈ సందర్భంగా డిసి చైర్మన్ వాసురాజు మాట్లాడుతు గోపవరం లాకుల వద్ద మరింత శుభ్రం చెయ్యాలని లేకుంటే చివరి గ్రామాలకు నీరు అందించటానికి ఇబ్బంది కరంగా మారిద్దని పని చేయిస్తున్న కాంట్రాక్టర్ సీతనపల్లి నీటి సంఘం అధ్యక్షులు కట్టా రమేష్‌ని ఆదేశించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా శివారు ప్రాంతమైన కైకలూరు ప్రాంతానికి త్రాగు, సాగు నీరు అందకపోవటంతో రైతులు ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

# 31వ తేదీ వరకు 5 మండలాల్లో 175 గ్రామాల్లో పిసా సభలు



బుట్టాయిగూడెం/ఏలూరు,మేజర్ న్యూస్ : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కోటరామచంద్రాపురం వారి ఆధ్వర్యంలో గల బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, కుకునూరు,వేలేరుపాడు 5 షెడ్యూల్ మండలముల యందు 175 పిసా గ్రామ సభలు నిర్వహించుటకు జాయింట్ కలెక్టరు పి.ధాత్రి రెడ్డి ఈ నెల 26వ తేదీ గురువారం అధికారిక ప్రకటనకు ఆమోదం తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు పిసా గ్రామసభలు నిర్వహించుటకు గల ప్రదేశములను మండల ప్రజా పరిషత్ అధికారి వారి ద్వారా స్థలం,ప్రదేశముల నిర్ధారణ చేయబడునన్నారు. జనవరి 3వ తేదిన ఎన్నికల నిర్వహించి అధికారులకు ప్రత్యేక శిక్షణ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కోట రామ చంద్రాపురం, వై.టి.సి సెంటర్ నందు శిక్షణ ఇవ్వబడునన్నారు.

జనవరి 1 తేది నుండి 5 వరకు 175 పిసా గ్రామసభ గ్రామములు,వాటికి అనుసంధానంగా యున్న గ్రామాలయందు పీసా గ్రామ సభలకు ఉపాధ్యక్షుడు,కార్యదర్శి ఎన్నిక గురించి మండల ప్రజా పరిషత్ సిబ్బంది ద్వారా ప్రచారం చేయబడునన్నారు.

7 తేది నుండి 10 వరకు 175 పిసా గ్రామసభ గ్రామల యందు ప్రభుత్వం వారిచే ఎంపిక చేయబడిన అధికారుల చేత ఎన్నికల నిర్వహించబడునన్నారు. ఈ ప్రక్రియ అంతటిలో సంభందిత మండల ప్రజా పరిషత్ అధికారివారిని ఎన్నికల పర్యవేక్షణ అధికారులుగా, ప్రణాళి కాబద్ధమైన పనులు చేయవలసినదిగా జిల్లా జాయింట్ కలెక్టరు ఆదేశించారు.

# సిపిఎం ఉద్యమ నాయకుడు ఉద్దరాజు రామం పుస్తకావిష్కరణ



నరసాపురం, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతం నుండి ఉద్యమ కారునిగా ఎదిగిన ఉద్దరాజు రామం ఉద్యమ శిఖరంలాంటి వారని పలువురు వక్తలు కొనియాడారు.ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సి.పి.ఎం.నేత ఉద్దరాజు రామం జీవిత విశేషాలతో కూడిన పుస్తకాన్ని గురువారం సి.పి.ఎం.పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ఆవిష్కరించారు. పట్టణంలోనిఅల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి సి.పి.ఎం.జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ఉద్దరాజు రామం గొప్ప నిష్కలంక దేశభక్తుడని అన్నారు.అత్యంత సామాన్య జీవితాన్ని గడిపిన తొలి తరం కమ్యూనిస్టు రామం అని తెలిపారు. బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించారన్నారు. సుందరయ్యతో కలిసి ఉద్దరాజు రామం కుల వివక్షకు వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేసారన్నారు.పలు సంఘ సంస్కరణ కార్యక్రమాలు చేపట్టిన రామం అందరికీ ఆదర్శప్రాయు డయ్యారన్నారు. సి.పి.ఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సోషలిస్టులు, కమ్యూనిస్టులు, ఇతర అనేక శక్తులు పోరాటం జరిపాయని ఆ పోరాటం లో వీరోచితంగా పాల్గొన్న నాయకుడు ఉద్దరాజు రామం అని అన్నారు. 1957 నుండి 1962వరకూ పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన రామం చాలా చురుకైన పాత్ర పోషించారన్నారు. ఈ సభలో సి.పి.ఎం.కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్,రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, కె.రమాదేవి, రామం తనయుడు ఉద్దరాజు బాపిరాజు, డి.వి.ఎస్.వర్మ తదితరులు మాట్లాడారు. తొలుత వక్తలను సి.పి.ఎం.నాయకులు కవురు పెద్దిరాజు వేదికపైకి ఆహ్వానించగా చింతకాయల బాబూరావు వందన సమర్పణ చేసారు.

# ఆడ పిల్లాలను గౌరవించాలి : శ్రీ చైతన్య విద్యార్థుల భారీ ర్యాలీ



కైకలూరు,మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ చైతన్య స్కూల్ కైకలూరు నందు నిర్వహించిన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా డిసెంబర్ నెల కు సంబంధించి బేటీ సామాన్ రెస్పెక్ట్ ద గర్ల్స్ కార్యక్రమంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ర్యాలీలో 400 మంది విద్యార్థులతో ప్లకార్డు స్లోగన్స్ రోడ్లన్నీ మార్మోగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద్ర మాట్లాడుతూ ఆడపిల్లలను గౌరవించడం మన సాంప్రదాయమని వాళ్ల కి ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇవ్వవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏసియన్ ఎస్ పార్ధసారథి ,ఏలూరు రీజనల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ భాస్కర్ ,ఏలూరు జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, పాఠశాల ఏవో పి దానయ్య ,ప్రైమరీ ఇంచార్జి కే స్వర్ణలత, పాఠశాల డీన్ పి నరేష్ కుమార్, పాఠశాల సి ఇన్చార్జి ఏసుబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విజయరాయిసెక్షన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత


ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లా పెదవేగి మండలం విజయరాయి సెక్షన్ నందు శుక్రవారం 132/33కెవి పెదవేగి నుంచి రాయుడుపాలెం వచ్చే 33కెవి చెట్లు నరుకుటాకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. ఎమ్ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక విజయరాయి సెక్షన్ పరిధిలోని విజయరాయి సబ్ స్టేషన్ , రాయుడుపాలెం సబ్ స్టేషన్ ,బాపిరాజు గూడెం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని, కనుక వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా అంబేద్కర్ కోరారు.

# భక్తి శ్రద్ధలతో అమ్మవారి దీక్ష



కైకలూరు,మేజర్ న్యూస్ : ఏటా కార్తీక్ మాసంలో మొదలయ్యే భవాని దీక్షలు నవంబర్ నుంచి ప్రారంభమై 40 రోజులు పాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తూ దీక్షలు చేపడుతారు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు భవాని దీక్షలు ధరిస్తారు. కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు12-11-2024 నుండి 26-12-2024 వరకు శ్రీ పెద్దింటి మాల ధార దీక్ష జరిగినది. గురువారం నాడు పూర్ణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ పెద్దింటి అమ్మవారి మాల ధారణను 60 మంది మాల ధారణ ధరించి యున్నారు. అమ్మవారి మాల ధారణ విరమణ గురు పెద్దింటి అమ్మవారి ఇరు మూడోలు పెట్టేటి పరమేశ్వర రావు ఇరుముడులు విరమణ కార్యక్రమం నిర్వహించామని, పత్రిక ప్రకటన ద్వారా ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలియజేసినారు.

# రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : డిఎన్ఆర్



కైకలూరు, మేజర్ న్యూస్ : జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు దూలం నాగేశ్వరావు గురువారం వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కైకలూరు గాంధీ బొమ్మ సెంటర్లో గల రంగా విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వంగవీటి మోహన రంగాని యువత ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉండాలని వంగవీటి మోహనరంగా భౌతికంగా మన మధ్య లేకపోయినా పేదల కోసం ఆయన చేసిన మంచి అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాలు ద్వారా ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారన్నారు. రాజకీయ చరిత్రలో జైలు గోడల మధ్య ఉండి ప్రజల అభిమానంతో గెలిచిన ఒకే ఒక్క రాజకీయ యోధుడు వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. రంగ మరణించి 36 ఏళు అవుతున్న ఇప్పటికీ ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చేసుకుంటున్నామని అది నిజమైన ప్రజానాయకుడికి ఉన్న లక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు ఉచ్చుల చిన్నిరాజు షేక్ రఫీ,పెంచికలమర్రు గ్రామ సర్పంచ్ జయ మంగళ కాసులు,దారా రమేష్, కైకలూరు మండల కో ఆప్షన్ సభ్యులు సోమల శ్యాంసుందర్,తోట మహేష్, బిరుదుగడ్డ లాజరు,పంజా రామారావు,సింగంశెట్టి రాము,తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన 'దేశం' నేత నాయుడు





నరసాపురం,మేజర్ న్యూస్ : పట్టణంలోని కోటిపల్లి వారి సెంటర్లో నూతనంగా ఏర్పాటుచేసిన వంగవీటి మోహన రంగా, ఇందిరాగాంధీ విగ్రహాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వంగవీటి రంగా పేదల కోసం, ఆపదలో ఉన్న వారి కోసం ఎన్నో కార్యక్రమాలు చేశారని కొనియాడారు. టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్ తదితరులు మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయంలో వంగవీటి మోహన రంగ వర్ధంతి సభ రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. మండలంలోని చిట్టవరం గ్రామంలో రంగా విగ్రహానికి ఆర్డీవో దాసి రాజు పూలమాలవేసినివాళులర్పించారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి




రౌతులపూడి, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలని రౌతులపూడి మండలం పారుపాక గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను హేళనమైన అనుచితమైన వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణ తన పదవికి రాజీనామా చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రౌతులపూడి మండల కమిటీ పిలుపునిచ్చింది. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్స రాలు పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న చర్చల్లో అంబేద్కర్ పేరు సహించలేని మోడీ పరివార్ దుః దురహంకార పూర్వకంగా అంబేద్కర్ ను అవమానపరిచారని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె జనార్ధన్ అన్నారు.గోద్రా అల్లర్లు లో ఊచకోత కోసి జైలు శిక్ష అనుభవించిన ముద్దాయి అమిత్ షా అని ఆరోపించారు. అంబేద్కర్ పట్ల బహిరంగ క్షమాపణ యావత్ భారత్ జాతికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ సామిరెడ్డి నారాయణమూర్తి జిల్లా కమిటీ సభ్యులు పేరూరు లక్ష్మి మండల కమిటీ సభ్యులు కాకర జయరాజు ఆవాల అప్పలరాజు పందిరి కుమారి రత్నం దేగల రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల,కార్మికుల అభ్యున్నతి కోసం ప్రాణత్యాగం చేసిన 'వంగవీటి'





### - మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రంగా 36వ వర్ధంతి సందర్భంగా స్థానిక మారుతి థియేటరు సెంటర్లో ఉన్న రంగా విగ్రహానికి గురువారం పూలమాల వేసి మంత్రి రామానాయుడు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగాను ఒక కుల నాయకుడిగా పరిగణించడం సమంజసం కాదన్నారు. ఆ రోజుల్లో బలహీన వర్గాలకు కార్మికులకు ఇళ్ల స్థలాల కోసం ఆమరణ దీక్ష చేస్తూ ఆయన హత్యకు గురయ్యారన్నారు. తన జీవితకాలంలో కార్మికులు అభ్యున్నతి కోసంపాటు పడిన వ్యక్తి రంగా అని మంత్రి కొనియాడారు. సాహసమే ఊపిరిగా పోరాటమే శ్వాసగా నిరంతరం పాటుపడిన గొప్ప ప్రజానాయ కుడని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ రాజ్యాధికారం దక్కని జాతి మనుగడ కోల్పోతుందని చెప్పిన డాక్టరు బి ఆర్ అంబేద్కర్ మాటలను గుర్తు చేసుకుంటూ కాపు కులస్థులంతా ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగా నరసింహారావు,రంగా యూత్ అధ్యక్షులు మండెల రజనీ, చాంబరు అధ్యక్షులు కె.వి.ఆర్.నరసింహరావు,పెనుమాక రామ్మోహన్, చెవాకుల సూర్యనరేష్,కొమ్ముల మురళి,వైఎస్ఆర్సీపీ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, అడబాల వెంకటరమణ, చేగొండి సూర్యప్రకాష్,నడపన గోవింద రాజులు నాయుడు, జనసేన నాయకులు బోనం చినబాబు, తులా రామలింగయ్య, సిడగం సురేంద్ర, మైగాపుల పద్మజ, గుండుమోగుల వీరాస్వామి,బల్లెం ప్రశాంత్,అర్జి సాయి పుర ప్రముఖులు, ఇనుకొండ శేషాద్రి,రావి శివ, కుంపట్ల రాజా,జీ వి,మండేల జీజీ,బోనం మునసబు,మండేల పెద్ద,రాయి సూరిబాబు, కానూరిజిబాబు, కొమ్ములదినేష్,యాళ్ల రవీంద్రనాథ్, సుంకర గణేష్ ,చినిమిల్లి గణపతి ,చెన్ను విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించిన బడేటి బుజ్జి



**ఏలూరు, మేజర్ న్యూస్:** సూర్యోద యం కన్నా ముందే ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలను పరిష్కరించి, పేద ప్రజలను అక్కున చేర్చుకున్న అత్యంత ప్రజాదరణ కలిగిన దివంగత ప్రజానాయకులు ,ఏలూరు మాజీ శాసనసభ్యులు బడేటి కోట రామారావు (బుజ్జి అన్నయ్య) అని,రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు. ఏలూరు నగరంలో బడేటి బుజ్జి ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేన ఆయన కాంస్య విగ్రహానికి చర్మకారుల సంఘం తరపున హరికృష్ణ, సంఘ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన అందించిన సేవలను రేపటి తరాల కోసం ఆయన కాంస్య విగ్రహం నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆయన భౌతికంగా దూరమైన ప్రతి పేదవాడి గుండెల్లో జీవించే ఉన్నారని, ఆయన లేని లోటు తీరనిదని అన్నారు చర్మకార సంఘం జిల్లా అధ్యక్షులు బేతపూడి నారాయణస్వామి, నగర అధ్యక్షులు జొన్నకూటి రవి, నగర ప్రధాన కార్యదర్శి చౌటుపల్లి సత్యనారాయణ, జిల్లా నగర సంఘ నాయకులు వేల్పుల జయరాజు, బడిపాటి రామకృష్ణ, ఉండి నాగేశ్వరరావు, ధారా మారావు, మట్టా విజయ్, పోతుల డేవిడ్ ,చింతటి వెంకి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**చాట్రాయి,మేజర్ న్యూస్:** చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం విస్సన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రిపార్థుడు. మెమోరియల్. హాస్పటల్ అమెరికను. హాస్పటలు. నూజివీడు డాక్టర్లచే ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. పోలవరం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెలికాని బాబ్జి గృహంలో వైద్య శిబిరం నిర్వహించారు ఈ కంటి వైద్య శిబిరంలో 47 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 23 మందికి శాస్త్ర. చికిత్స చేయవలసిందిగా వైద్య నిపుణులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దత్తు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రంగారెడ్డి సిబ్బంది. పాల్గొన్నారు.

# బియ్యం సేకరణ వేగవంతం చేయాలి

### - ఇప్పటివరకు 3 లక్షల 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ : జెసి



**భీమవరం,మేజర్న్యూస్:** జిల్లా కలెక్టరేటు లోని జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో గురువారం బియ్యం సేకరణ, ధాన్యం కొనుగోలు, గోడౌన్లు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు టి రాహుల్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 3 లక్షల 85 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో బియ్యం సేకరణ కూడా లక్ష్యాలు సాధించాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 59 వేల మెట్రిక్ టన్నులు సేకరించవలసి ఉండగా ఇప్పటివరకు 1 లక్ష 3 వేలు మెట్రిక్ టన్నులు బియ్యం సేకరణ జరిగిందని, మిగిలిన 1 లక్ష 56 వేలు మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ఫిబ్రవరి నెల చివరినాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి పశ్చిమ గోదావరి జిల్లాను మొదటి స్థానం నిలిచేలా సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు, ఎఫ్సీఐ డియం రవీంద్రరెడ్డి, మేనేజరు రంజిత్ కుమార్, సహాయక మేనేజరు యం.డి.ఇబ్రహీమ్,యస్డబ్ల్యూ మేనేజరు భానుమూర్తి, సిడబ్ల్యూసి మేనేజరు వేణు, ఇతర గౌడౌన్స్ మేనేజర్లు,రైసు మిల్లర్స్ అధ్యక్షులు జిల్లా సామంత పూడి శ్రీరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడిగుంట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్కు అంతరాయం

**ఏలూరు, మేజర్ న్యూస్:** ఈనెల 27వ తేదీ గుడిగుంట సబ్ స్టేషన్లో యార్డ్ మైంటెనెన్సు వర్క్ కారణంగా కొప్పుల వారిగూడెం, జోగన్నపాలెం, గాలయగూడెం ఈ మూడు ఫీడర్లు 3ఫేస్ మోటార్లకు విద్యుత్ సరఫరా 27వ తేదీ తెల్లవారు జాము 4 నుండి ఉదయం 8 వరకు 4 గంటలు పనులు చేయడం జరుగుతుందని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన సరఫరా మధ్యాహ్నం 12 గంటకు వచ్చి సాయంత్రం 4 వరకు చేయడం జరుగుతుందని. 27వ తేదీన గృహాలకు విద్యుత్ పూర్తిగాను, ఇండస్ట్రియల్స్ ఫీడర్లు ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరుకు పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని,దయచేసి వీనియోగదార్లు, రైతులు గమనించి, సహకరించాలని కోరారు.

### నేడు ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమీషన్ ఏలూరు పర్యటన



**ఏలూరు,మేజర్న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల లోని ఉప-వర్గీకరణపై విచారణ చేయడానికి నియమిం చిన ఏకసభ్య కమిషన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఈనెల 27వ తేదీ శుక్రవారం జిల్లాలో పర్యటించ నున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఏలూరు కలెక్టరేట్ గోదావరి మీటింగ్ హాల్లో జిల్లా యంత్రాం గం, వివిధ ఉప కులాల సభ్యులు, సంఘాలతో సమావేశమై వినతి పత్రాలు స్వీకరిస్తారన్నారు. ఏక సభ్య కమిషన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని షెడ్యూల్ కులాలకు సంబంధించి, వ్యక్తులు, సంఘాలు, సంస్థలు, నుండి మెమోరాండం లేదా వినతి పత్రాలను స్వీకరించి పరిశీలన చేసి రాష్ట్ర ప్రభుత్వనికి నివేదికను సమర్పిస్తారని తెలిపారు. కమిటీ పరిశీలించే అంశాలు: తమ మెమోరాండం, వినతి పత్రాలను,పైరెండు అంశాలకు సంబంధించిన వాస్తవాలను తగు ధృవీకరణ ఒరిజినల్ పత్రాలతో ఈనెల 27వ తేదీ ఉదయం 11. నుంచి మధ్యాహ్నం 2 లోపు ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో సమర్పించవచ్చున్నారు.

## పదవ తరగతి పరీక్షలపై జడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ సమీక్ష



**ఏలూరు,మేజర్న్యూస్:** ఏలూరు జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో పెద పాడు మండల విద్యా శాఖ అధికారులతో పదవ తరగతి విద్యా ర్థుల 100 రోజుల ప్లాన్ గురించి సమీక్షా సమావేశం జరిగింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ గురువారం సమీక్షించారు.

### శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**నరసాపురం రూరల్, మేజర్న్యూస్ :** మండలంలోని లక్ష్మణే శ్వరంలో గల శ్రీ దుర్గా లక్ష్మణే శ్వర స్వామి హుండీ గురువారం లెక్కించారు. భీమవరం ఇన్స్పెక్టరవి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ లెక్కింపు జరిగింది. 1,80,198 రూపాయలు భక్తులు సమర్పించినట్లు కార్యనిర్వాహణాధికారి సిహెచ్ సురేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంరమేష్ తదితరులు పాల్గొన్నారు.